"సంగమయుగము ఉత్సవము యొక్క యుగము - ఉత్సవము జరుపుకోవడము అనగా అవినాశీ ఉల్లాస-ఉత్సాహాలలో ఉండడము"

ఈ రోజు త్రిదేవుల రచయిత అయిన త్రిమూర్తి శివబాబా తమ ఆత్మిక డైమండ్ లతో కలిసి డైమండ్ జూబ్లీ లేక డైమండ్ జయంతిని జరుపుకునేందుకు వచ్చారు. ఈ విచిత్ర జయంతినే డైమండ్ జయంతి అని అంటారు ఎందుకంటే తండ్రి అవతరించిందే గవ్వ సమానమైన ఆత్మలను వజ్రతుల్యంగా తయారుచేయడానికి. కావున బాప్ దాదా నలువైపులా ఉన్న పిల్లలను ఎవరైతే వజ్రం కన్నా అమూల్యంగా ఉన్నారో వారందరినీ ఎదురుగా చూస్తున్నారు. బాప్ దాదా ఎదురుగా కేవలం మధుబన్ యొక్క సభ మాత్రమే కాదు కానీ విశ్వంలోని నలువైపుల ఉన్న బ్రాహ్మణ పిల్లల యొక్క సభ ఉంది. అందరి హృదయపూర్వక అభినందనల యొక్క స్నేహంతో నిండిన గీతాలు అనండి, మాటలు అనండి, వాటిని తండ్రి సమీపంగా ఉండి వింటున్నారు. హృదయంలోని ధ్వని హృదయాభిరాముని వద్దకు మొదట చేరుకుంటుంది. బాప్ దాదా చూస్తున్నారు - పిల్లల సేవ యొక్క ప్రత్యక్ష ప్రమాణము నలువైపుల నుండి తండ్రి యొక్క స్వీట్ హోమ్ అయిన మధుబన్ వరకు చేరుకుంటుంది. మామూలుగా కూడా శివజయంతిని ఉత్సవము అని అంటారు. యథార్థ రీతిలో ఉత్సవాన్ని బ్రాహ్మణులైన మీరే జరుపుకుంటారు ఎందుకంటే ఉత్సవం యొక్క అర్థమే - సర్వులు ఉల్లాస-ఉత్సాహాలలో ఉండడము. మరి మీరెవరెవరైతే ఇక్కడ కూర్చున్నారో మీ అందరి హృదయాలలో ఉల్లాస ఉత్సాహాలు ఎంత వరకు ఉన్నాయి? అవినాశిగా ఉన్నాయా లేక ఈ రోజు కోసమే ఉన్నాయా? అవినాశీగా ఉన్నాయి కదా? అందుకే బాప్ దాదా ఈ శ్రేష్ఠ సంగమయుగాన్ని ఉత్సవము యొక్క యుగము అని అంటారు. ప్రతి రోజు మీ కొరకు ఉత్సాహ సంపన్నమైనది. ప్రతి రోజు ఉత్సవమే.

''అనేకతలో ఐక్యత'' అని గాయనం కూడా ఉంది, ఈ టాపిక్ ను కూడా మీరు పెడతారు. ప్రాక్టికల్ గా అనేక దేశాలు, అనేక భాషలు, అనేక రూపాలు, రంగులు ఉన్నా కూడా అనేకతలో కూడా అందరి హృదయాలలో ఐక్యత ఉంది కదా! ఎందుకంటే తండ్రి ఒక్కరే. అమెరికా నుండి వచ్చినా, ఆఫ్రికా నుండి వచ్చినా హృదయంలో ఒక్క తండ్రే ఉన్నారు, ఒక్క శ్రీమతంపై నడిచేవారిగా ఉన్నారు. కావున అనేక భాషలు ఉంటూ కూడా మనసు యొక్క గీతము, మనసు యొక్క భాష ఒక్కటే ఉండడము అనేది బాప్ దాదాకు మంచిగా అనిపిస్తుంది. ఏ భాషకు చెందినవారైనా సరే అందరికీ నల్ల కిరీటమైతే లభించింది (అందరూ హెడ్ ఫోన్స్ ద్వారా తమ తమ భాషల్లో వింటున్నారు), ఇప్పుడు ఈ నల్ల కిరీటమే మారి గోల్డెన్ కిరీటంగా అవుతుంది. కానీ అందరి మనస్సులోని భాష ఒక్కటే మరియు 'నా బాబా' అన్న ఒకే పదము ఉంది. అన్ని భాషల వారు 'నా బాబా' అని అనండి. అవును, ఈ ఒక్క పదమే ఉంది. కావున అనేకతలో ఐక్యత ఉంది కదా!

ఉత్సాహంలో ఉండేవారు అనగా సదా ఉత్సవాన్ని జరుపుకునే శ్రేష్ఠ ఆత్మలు. ఎప్పుడూ ఉత్సాహము తగ్గకూడదు. ఇంతకుముందు కూడా వినిపించాము - బ్రాహ్మణ జీవితం యొక్క శ్వాస ఉల్లాస-ఉత్సాహాలు. ఒకవేళ శ్వాస పోయినట్లయితే జీవితము క్షణంలో అంతమైపోతుంది కదా! కావున బ్రాహ్మణ జీవితంలో ఒకవేళ ఉల్లాస-ఉత్సాహాల శ్వాస లేకపోతే బ్రాహ్మణ జీవితమే లేదు. ఎవరైతే సదా ఉల్లాస-ఉత్సాహాలలో ఉంటారో వారు - బ్రాహ్మణులు అంటేనే ఉల్లాస-ఉత్సాహాలు అని నషాతో అంటారు మరియు ఎవరి ఉల్లాస-ఉత్సాహాలైతే తగ్గిపోతాయో వారి మాటలే మారిపోతాయి. వారంటారు - అది నిజమే... అలాగే అవ్వాలి... అయిపోతుందిలే... ఈ భాషకు, ఆ భాషకు ఎంత తేడా ఉంటుంది! వారి ప్రతి మాటలో 'అవ్వాలి' అన్నది తప్పకుండా ఉంటుంది - అలాగే అవ్వాలి... అని అంటూ ఉంటారు. ఈ 'అవ్వాలి-అవ్వాలి' అన్నది ఉంటుంది కదా. ఉల్లాస ఉత్సాహాల ప్రెజర్ తక్కువ అవ్వడంతోనే ఇటువంటి మాటలు, బలహీనతతో కూడుకున్న మాటలు వస్తాయి. కావున ఉల్లాస ఉత్సాహాలు ఎప్పుడూ తక్కువవ్వకూడదు. ఉల్లాస-ఉత్సాహాలు ఎందుకు తక్కువవుతాయి? బాప్ దాదా సదా 'వాహ్-వాహ్' అనండి అని చెప్తారు కానీ మీరు 'వై-వై (ఎందుకు-ఎందుకు)' అని అంటారు. ఒకవేళ ఏ పరిస్థితిలోనైనా ఎందుకు అన్న పదము వస్తే ఉల్లాస-ఉత్సాహాల ప్రెషర్ తక్కువైపోతుంది. బాప్ దాదా గత సంవత్సరంలో కూడా విశేషంగా డబుల్ విదేశీయులకు చెప్పారు - వై (ఎందుకు) అన్న పదాన్ని బ్రాహ్మణుల డిక్షనరీలో మార్చివేయండి, వై (ఎందుకు) అన్న పదము వచ్చినప్పుడు ఫ్లై (ఎగిరిపోవటము) అన్న పదాన్ని గుర్తుంచుకున్నట్లయితే వై (ఎందుకు) అనేది సమాప్తమైపోతుంది. ఏదైనా చిన్న

పరిస్థితి పెద్దగా అనిపించినప్పుడు వై (ఎందుకు) అన్న పదము వస్తుంది - ఇది ఎందుకు, ఇది ఏమిటి... అక్కడ ఎగిరిపోతే అప్పుడు పరిస్థితి ఏమవుతుంది? ఒక చిన్న ఆట వస్తువు. కావున ఎప్పుడైనా వై అన్న పదము మనస్సులోకి వచ్చినప్పుడు ఇలా చెప్పండి - బ్రాహ్మణ డిక్షనరీలో వై అన్న పదము లేదు, ఫ్లై అన్నదే ఉంది ఎందుకంటే వై, వై అన్నది అయ్యో, అయ్యో అనేలా చేస్తుంది. బాప్ దాదాకు నవ్వు కూడా వస్తుంది, ఒకవైపు - మాలాంటి శ్రేష్ఠ భాగ్యము ఇంకెవరికీ లేదు అని అంటారు. ఇప్పుడిప్పుడే ఇలా అంటారు, మళ్ళీ ఇప్పుడిప్పుడే ఉత్సాహము తగ్గిపోతే - ఏమో, నా భాగ్యమే ఇలా ఉందేమో, నా భాగ్యంలో ఇంతే ఉందేమో! అని అంటారు. మరి ఇది అయ్యో-అయ్యో అన్నట్లే కదా. కావున ఎప్పుడైనా అయ్యో-అయ్యో అనే దృశ్యాలు వస్తే అక్కడ వాహ్, వాహ్ అని అనండి, అప్పుడు దృశ్యము కూడా మారిపోతుంది మరియు మీరు కూడా మారిపోతారు.

డబుల్ విదేశీయులు ఈ రోజుల్లో 'పాజిటివ్ థింకింగ్' అనే కోర్సును చేయిస్తున్నారు కదా. అందరూ విదేశాల్లో విశేషంగా ఈ కోర్సును చేయిస్తున్నారా? మరి మీకు కూడా చేసుకుంటున్నారా లేక ఇతరులకే చేయిస్తున్నారా? అటువంటి పరిస్థితి ఏమైనా వచ్చిన సమయంలో స్వయాన్ని ఒక విద్యార్థిగా చేసుకొని, స్వయమే టీచర్ గా అయి స్వయానికి ఈ కోర్సును చేయించుకోండి. మీకు మీరు చేయించుకోగలరా లేక కేవలం ఇతరులకు మాత్రమే చేయించగలరా? ఇతరులకు చేయించడం సహజము. ప్రతి వ్యక్తిని, ప్రతి విషయాన్ని పాజిటివ్ వృత్తితో చూడడము, వినడము మరియు ఆలోచించడము అనేది న్యాచురల్ స్థితిగా అయినప్పుడు స్థితి ఎలా ఉంటుంది? ఈ రోజుల్లో సైన్స్ ద్వారా ఎటువంటి సాధనాలు వెలువడ్డాయంటే - వాటి ద్వారా కూడా రఫ్ గా ఉన్న ముడి సరుకును కూడా చాలా సుందరమైన రూపంలోకి మార్చివేస్తారు. ఎలా ఉన్న వాటిని ఎలా తయారుచేస్తారో చూసారు కదా! మరి మీ వృత్తి ఇటువంటి పరివర్తన చేయలేదా? రావడం నెగెటివ్ రూపంలో వచ్చినా కానీ మీరు నెగెటివ్ ను పాజిటివ్ వృత్తితో మార్చివేయండి. ఒకవేళ అలజడిలోకి వస్తే దానికి కారణము ఏమిటంటే - నెగెటివ్ ను వినడము, ఆలోచించడము, మాట్లాడడము లేక చేయడము. నెగెటివ్ ను ఆలోచించకండి, చూడకండి, మాట్లాడకండి, చేయకండి అనే మోడల్ ను తయారుచేస్తారు కదా. సైలెన్స్ శక్తి నెగెటివ్ ను పాజిటివ్ లోకి మార్చలేదా? మీ మనసు మరియు బుద్ధి ఎలా తయారవ్వాలంటే ఇక దానిని నెగెటివ్ అనేది టచ్ చేయకూడదు, క్షణంలో పరివర్తన అయిపోవాలి. ఇటువంటి తీవ్రవేగంతో కూడిన అనుభూతిని చేయగలరా? మనస్సు మరియు బుద్ధి ఇటువంటి తీవ్రవేగంతో కూడుకున్న యంత్రాలుగా అవ్వాలి. అలా అవ్వగలదా లేక సమయం పడుతుందా? లేక నెగెటివ్ విషయం వచ్చినప్పుడు కొద్దిగా ఆలోచించనివ్వండి, ఇదేమిటో చూడనివ్వండి అని అంటారా! తీవ్ర వేగంతో పరివర్తన అయిపోవాలి - దీనినే బ్రాహ్మణ జీవితం యొక్క సంతోషము లేక ఆనందము అని అంటారు. జీవించాలంటే ఆనందంగా జీవించండి. ఆలోచిస్తూ, ఆలోచిస్తూ జీవించడమంటే అది జీవించడం కాదు. మీరు ఇతరులకు - రాజయోగము జీవించే కళ అని చెప్తారు. మరి మీరు రాజయోగీ జీవితము కలవారు కదా. లేక కేవలం చెప్పేవారేనా? రాజయోగము అనేది జీవించే కళ అన్నప్పుడు మరి రాజయోగుల కళ ఏమిటి? ఇదే కదా? కావున ఉత్సవాన్ని జరుపుకోవడము అనగా ఆనందంగా ఉండడము. మనసు కూడా ఆనందంగా, తనువు కూడా ఆనందంగా, సంబంధ-సంపర్కాలు కూడా ఆనందంగా ఉండడము.

చాలా మంది పిల్లలు ఏమంటారంటే - మా వరకు మేము బాగానే ఉంటాము, మా ఆనందంలో మేముంటాము కానీ సంబంధ-సంపర్కాలలో ఆనందంగా ఉండడము అనేది అప్పుడప్పుడే జరుగుతుంది. కానీ సంబంధ-సంపర్కాలే మీ స్థితికి పేపర్ (పరీక్ష) వంటివి. ఒకవేళ విద్యార్థి ఇలా అంటే - మామూలుగా అయితే నేను పాస్ విత్ ఆనర్ గా ఉంటాను కానీ పరీక్ష సమయంలో మార్కులు తగ్గిపోతాయి, ఇటువంటి వారిని ఏమంటారు? మరి మీరైతే అలా లేరు కదా! మీరు ఫుల్ పాస్ అయ్యేవారే కదా? బాప్ దాదా వినిపించారు - ఎవరైతే సదా తండ్రికి సమీపంగా ఉంటారో వారు పాస్. సమీపంగా లేకపోతే పాస్ కానట్లే. మరి సదా ఎక్కడ ఉంటారు? దూరంగా ఉంటారా, సమీపంగా ఉండరా! డబుల్ విదేశీయులైతే డబుల్ సమీపంగా ఉండాలి కదా! అచ్ఛా.

డబుల్ విదేశీయులు ఈసారి హై జంప్ చేసారు. మధుబన్ కు హై జంప్ చేసి చేరుకున్నారు. (ఈ సారి డబుల్ విదేశీయులు ప్రతి సంవత్సరం కన్నా ఎక్కువ సంఖ్యలో మధుబన్ కు చేరుకున్నారు) అచ్ఛా, డబుల్ విదేశీయులలో కూడా చాలా మందికి పట్టపురాణులుగా అయ్యే (నేలపై పడుకునే) అవకాశం మంచిగా లభించింది. పట్టపురాణులుగా అవ్వడంలో (నేలపై పడుకోవడంలో) ఆనందం ఉందా లేదా? మీ సూట్ కేసులే ఎంత ఉంటాయంటే వాటిపైనే పడుకుండిపోవచ్చు ఎందుకంటే ఒకటి పెద్దది తీసుకొస్తారు, ఇంకొకటి చిన్నది తీసుకొస్తారు, ఆ చిన్నదానిని దిండుగా చేసుకోండి. స్థలం మిగులుతుంది కదా! మంచిగా అనిపిస్తుంది. పెద్ద పెద్ద సూట్ కేస్ లను ఏ విధంగా లాక్కుంటూ

తీసుకొస్తున్నారు అన్న దృశ్యాన్ని బాప్ దాదా చూస్తారు! ఆ దృశ్యం మంచిగా అనిపిస్తుంది కదా! సంగమంలో ఈ శ్రమ కూడా కొద్ది సమయం కొరకే ఉంటుంది, ఆ తర్వాత ప్రకృతి కూడా మీకు దాసిగా అవుతుంది, అలాగే దాసీలు కూడా ఎంతో మంది ఉంటారు. అప్పుడిక మీకు సామానులు మోయవలసిన అవసరం ఉండదు. ఇప్పుడు మీ రాజ్యం స్థాపనవుతూ ఉంది, ఈ సమయంలో గుప్త వేషంలో ఉన్నారు, సేవాధారులుగా ఉన్నారు, తర్వాత రాజ్యాధికారులుగా అవుతారు. మరి సేవాధారులు అన్ని రకాల సేవలను చేయవలసి ఉంటుంది. ఎంతగా ఇక్కడ తనువు, మనస్సు, ధనము మరియు సంపర్కముతో సేవ చేస్తారో అంతగానే అక్కడ సేవాధారులు లభిస్తారు. అన్నింటి కన్నా ముందు ప్రకృతి యొక్క ఈ పంచ తత్వాలు మీ సేవాధారులుగా అవుతాయి. మీ రాజ్యభాగ్యము స్మృతిలో ఉంది కదా! ఎన్ని సార్లు రాజ్యాధికారులుగా అయ్యారు? లేక్కలేనన్ని సార్లు అయ్యారు మరియు అవుతూనే ఉంటారు. కానీ రాజ్యాధికారుల కన్నా కూడా ఇప్పటి సేవాధారీ జీవితము శ్రేష్ఠమైనది ఎందుకంటే ఇప్పుడు తండ్రి మరియు పిల్లలు కలిసి ఉన్నారు. ఏ రకమైన సేవ అయినా కానీ సేవ యొక్క ప్రత్యక్ష ఫలము ఇప్పుడే లభిస్తుంది. తండ్రి యొక్క స్నేహము, సహయోగము మరియు తండ్రి ద్వారా లభించిన ఖజానాలు ప్రత్యక్ష ఫలం రూపంలో లభిస్తాయి. ఎప్పుడైనా ఏదైనా విశేష సేవను చేసినప్పుడు మరియు యుక్తియుక్తంగా సేవ చేసినప్పుడు ఎంత సంతోషం ఉంటుంది! ఆ సమయంలోని మీ ముఖం యొక్క ఫోటోను తీసినట్లయితే అది ఎలా ఉంటుంది! ఒకవైపేమో సేవ చేస్తారు ఇంకొకవైపు ప్రత్యక్షఫలము మీ కొరకు సదా సిద్ధంగా ఉండనే ఉంటుంది. ఒక చేతితో సేవ చేయండి, ఇంకొక చేతితో ఫలాలు తినండి... ఈ విధంగా అనుభవం అవుతుందా? లేక సేవలో ఎంతో శ్రమ ఉందా? సేవలో అలజడి కలుగుతుందా లేదా? అప్పుడప్పుడు కలుగుతుంది. ఈ అలజడే పరిపక్వంగా చేస్తుంది, అనుభవజ్ఞులుగా చేస్తుంది. అలజడిలోకి ఎందుకు వస్తారంటే కేవలం వర్తమానాన్నే చూస్తారు. కానీ వర్తమానంలో దాగి ఉన్న భవిష్యత్తు ఏదైతే ఉందో, అది స్పష్టంగా కనిపించదు, అందుకే అలజడిలోకి వస్తారు. ఎంత పెద్ద నాజూకు పరిస్థితి అయినా సరే వాస్తవానికి అది భవిష్యత్తు కొరకు చాలా పెద్ద పాఠాన్ని నేర్పిస్తుంది, అది పరిస్థితి కాదు కానీ అది మీకు టీచర్ వంటిది. ఈ పరిస్థితి నాకు ఏ పాఠాన్ని నేర్పించింది అన్న దృష్టితో చూడండి. దీనినే నెగెటివ్ ను పాజిటివ్ లోకి పరివర్తన చేయడం అని అంటారు. కేవలం పరిస్థితిని మాత్రమే చూస్తే భయపడిపోతారు మరియు పరిస్థితి అనేది మాయ ద్వారా సదా కొత్త-కొత్త రూపాలలో వస్తుంది. ఇంతకుముందు ఏ రూపంలో వచ్చిందో అదే రూపంలో రాదు, కొత్త రూపంలో వస్తుంది. అప్పుడు - ఇది కొత్త విషయము, ఇది ఇలా జరగడం లేదు, ఇది ఇలా జరగకూడదు... అని అంటూ భయపడిపోతారు. కానీ మాయ అంతిమం వరకు బహురూపిగా అయి బహురూపాలను చూపిస్తుంది అని అర్థం చేసుకోండి. మాయకు బహురూపిగా అవ్వడం చాలా త్వరగా మరియు మంచిగా వస్తుంది. మీ స్థితి ఏ విధంగా ఉంటుందో, అటువంటి పరిస్థితినే తయారుచేసి తీసుకుని వస్తుంది. ఒకవేళ ఈ రోజు మీరు కాస్త నిర్లక్ష్యంతో కూడిన జీవితంలో ఉంటే మాయ కూడా అలాగే నిర్లక్ష్యం కలిగించే పరిస్థితి రూపంలో వస్తుంది. ఈరోజు కాస్త మూడ్ ఆఫ్ గా ఉంది, మూడ్ ఎలా ఉండాలో అలా లేదు, అప్పుడు మాయ కూడా మూడ్ ఆఫ్ చేసే పరిస్థితి రూపంలోనే వస్తుంది. అప్పుడు అనుకుంటారు - ఇప్పటికే నేను ఇలా ఆలోచిస్తున్నాను, ఇప్పుడింకా ఇలా జరిగిందేమిటి? అందుకే మాయను చూసేందుకు, తెలుసుకునేందుకు త్రికాలదర్శులుగా మరియు త్రినేత్రులుగా అవ్వండి. ముందు, వెనుక, ఎదురుగా త్రినేత్రులుగా అవ్వండి.

మీరందరూ త్రినేత్రులు మరియు త్రికాలదర్శులే కదా? డబుల్ విదేశీయులు త్రికాలదర్శులేనా - అవునా, కాదా? అందరూ చెప్పండి - హాజీయా లేక నాజీయా. (హా జీ) మీ భాషలో కన్నా ఈ భాషలో చాలా బాగా చెప్తారు. అందరూ సంతోషంగా ఉన్నారా? (హా జీ). ఇంత పెద్ద సమూహంలో సంతోషంగా ఉన్నారా? (హా జీ). వచ్చే సంవత్సరం ఇంతమంది గుంపులో రాకూడదు, కాస్త ఆలస్యంగా వద్దాము అని ఎవరైనా ఆలోచిస్తున్నారా? సంగఠనలోని సంతోషం కూడా ప్రియంగా అనిపిస్తుంది. ఆ మాటకొస్తే ఇచ్చిన ప్రోగ్రామ్ అనుసారంగానే రావాలి, ఎక్కువ మంది రాకూడదు కానీ అన్నింటిలోనూ ఎడ్జస్ట్ అవ్వగలిగే అలవాటు ఉండాలి. ఎడ్జస్ట్ అవ్వగలిగే శక్తి సదా విజయులుగా చేస్తుంది. బ్రహ్మాబాబాను చూసారు, చిన్న పిల్లలతో చిన్న పిల్లవానిగా అయి ఎడ్జస్ట్ అయ్యేవారు, పెద్దవాళ్ళతో పెద్దవారిగా అయి ఎడ్జస్ట్ అయ్యేవారు. బెగ్గరీ జీవితంలో నైనా, సాధనాల జీవితంలోనైనా రెండింటిలోనూ ఎడ్జస్ట్ అవ్వాలి మరియు సంతోషంగా అవ్వాలి, అంతేకానీ ఆలోచించి కాదు. ఇక్కడ దుఃఖితులుగా అయితే అవ్వరు కానీ సంతోషానికి బదులుగా కాస్త ఆలోచనలో పడతారు - ఇదేమిటి ఇలా అయ్యింది, ఎలా అయ్యింది... కావున ఆలోచించేవారికి ఎడ్జస్ట్ అయ్యే సంతోషాన్ని పొందేందుకు కాస్త సమయం పడుతుంది. మిమ్మల్ని మీరు చెక్ చేసుకోండి - ఎటువంటి పరిస్థితి అయినా అది మంచిదైనా లేక కదిలించేదైనా కానీ అన్ని వేళలా, అన్ని పరిస్థితులలో స్వయాన్ని ఎడ్జస్ట్ చేసుకోగలరా? డబుల్ విదేశీయులకు ఒంటరితనం కూడా మంచిగా అనిపిస్తుంది మరియు కంపానియన్స్ (సహచరులు) కూడా చాలా మంచిగా అనిపిస్తారు. కానీ కంపెనీలో ఉన్నా లేక ఒంటరిగా ఉన్నా రెండింటిలోనూ ఎడ్జస్ట్ అవ్వడము ఇదే బ్రాహ్మణ

జీవితము. సంగఠనలో ఉన్నప్పుడు తల బరువెక్కిపోవడం అన్నట్లు ఉండకూడదు - వద్దు, నాకు ఏకాంతం కావాలి, ఈ గోలలో వద్దు, నాకు ఒంటరిగానే కావాలి... అని అలా ఉండకూడదు. మనస్సు ఒంటరిగా ఉండడమంటే బాహ్యముఖత నుండి అంతర్ముఖతలోకి వెళ్ళిపోండి, అప్పుడు ఏకాంతము ఉంటుంది. కొంతమంది - ఒక్కరికే గది కావాలి, ఇద్దరు కూడా వద్దు అని అంటారు కదా, అలా ఒక్కరికే లభించినా సంతోషంగా పడుకోండి మరియు పది మందిలో పడుకోవలసి వచ్చినా సంతోషంగా పడుకోండి. విదేశీయులు పది మంది మధ్యలో పడుకోగలరా లేక అది కష్టమా? పడుకోగలరా? (హా జీ) అచ్ఛా, ఇప్పుడు వచ్చే సంవత్సరంలో 20-20 మందిని పడుకోబెడదాము. చూడండి, సమయం మారుతూ ఉంటుంది మరియు మారుతూనే ఉంటుంది. ప్రపంచంలోని పరిస్థితులు నాజూకుగా అవుతూ ఉన్నాయి, ఇంకా అవుతాయి కూడా. ఇలా అవ్వవలసిందే. ఇప్పుడు కేవలం ఒక్కో స్థానంలో వేర్వేరుగా అవుతున్నాయి కానీ చివర్లో అన్నివైపులా ఒకేసారి జరుగుతాయి. కనుక నాజూకు సమయం రావాల్సిందే. సమయం నాజూకుగా ఉన్నా కానీ మీ స్వభావం నాజూకుగా ఉండకూడదు. చాలా మంది స్వభావం చాలా నాజూకుగా ఉంటుంది కదా, కొద్దిగా శబ్దం వచ్చినా, కొద్దిగా ఏమైనా జరిగినా డిస్టర్బ్ అయిపోతారు. దీనినే నాజూకు స్థితి, నాజూకు స్వభావము అని అంటారు. కావున నాజూకు స్వభావము ఉండకూడదు. సమయం ఏ విధంగా ఉంటుందో, ఆ విధంగా స్వయాన్ని ఎడ్జెస్ట్ చేసుకోగలగాలి. ఈ అభ్యాసము మున్ముందు మీకు చాలా ఉపయోగపడుతుంది ఎందుకంటే పరిస్థితులు సదా ఒకే రకంగా ఉండవు మరియు మీ ఫైనల్ పేపర్ నాజూకు సమయంలో రానున్నది. అది ప్రశాంతమైన సమయంలో రాదు. నాజూకు సమయంలో వస్తుంది. కావున ఎంతగా ఇప్పటి నుండే స్వయాన్ని ఎడ్జెస్ట్ చేసుకునే శక్తి ఉంటుందో అంతగానే నాజూకు సమయంలో పాస్ విత్ ఆనర్ గా అవ్వగలుగుతారు. పేపర్ ఎక్కువ సమయమేమీ ఉండదు, పేపర్ చాలా తక్కువ సమయం ఉంటుంది కానీ నలువైపులా ఉన్న నాజూకు పరిస్థితులు ఉండగా వాటి మధ్యన పేపర్ ఇవ్వవలసి ఉంటుంది, అందుకే స్వయాన్ని స్వభావంలో కూడా శక్తిశాలిగా చేసుకోండి. ఏం చేయను, నా స్వభావం ఇలా ఉంది, నా అలవాటే ఇలా ఉంది అని అనడం కాదు, దీనిని నాజూకు స్వభావము అని అంటారు. చూడండి, బాప్ దాదా స్థాపన యొక్క ఆది సమయంలో అన్నీ అనుభవం చేయించారు. ఆది సమయంలో రాజకుమారులు, రాజకుమారీల కన్నా కూడా ఎక్కువ పాలనను, సాధనాలను అన్నింటినీ అనుభవం చేయించారు, మరియు ఆ తర్వాత బెగ్గరీ జీవితాన్ని కూడా పూర్తిగా అనుభవం చేయించారు. కావున ఎవరైతే రెండింటినీ అనుభవం చేసారో వారికి అలవాటైపోయింది. కానీ మీ ముందుకు ఇటువంటి సమయం ప్రస్తుతం ఇంకా రాలేదు కానీ రానున్నది. మీరు ఎక్కడ ఉన్నా కానీ అన్నీ కదలనున్నాయి, అన్ని ఆధారాలు తెగిపోనున్నాయి. మరి ఇటువంటి సమయంలో ఏం కావాలి? కేవలం ఒక్క తండ్రి యొక్క ఆధారము. మీరందరూ చాలా-చాలా అదృష్టవంతులు. మీరు వచ్చిన సమయము సాధనాలు సహజంగా లభించే సమయము. సహజ సాధనాలతో పాటు మీ యొక్క బ్రాహ్మణ జన్మ జరిగింది. కానీ సాధనాలు మరియు సాధన - సాధనాలను చూస్తూ సాధనను మర్చిపోవద్దు ఎందుకంటే చివర్లో సాధనయే ఉపయోగపడనున్నది. అర్థమైందా? అచ్ఛా.

నలువైపులా ఉన్న అమూల్యమైన విశేష రత్నాలకు, సదా ప్రతి రోజు ఉత్సాహంతో ఉత్సవాన్ని జరుపుకునే శ్రేష్ఠ ఆత్మలకు, సదా స్వస్థితి మరియు సేవ యొక్క ఉన్నతిలో బ్యాలెన్స్ ఉంచే దీవెనలకు అధికారీ ఆత్మలకు, సదా పరిస్థితిని సహజముగా దాటివేసే ఇటువంటి అచలమైన, స్థిరమైన మహావీర్ ఆత్మలకు బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు నమస్తే.

వరదానము:- సంపూర్ణత ద్వారా సంపన్నత యొక్క ప్రారబ్ధాన్ని అనుభవము చేసే సర్వ జంజాటాల నుండి ముక్త భవ

సంగమయుగములో సాగరము నుండి గంగ వేరుగా ఉండదు, గంగ నుండి సాగరము వేరుగా ఉండదు. ఈ సమయములోనే నది మరియు సాగరములు ఒకదానిలో ఒకటి ఇమిడిపోయే మేళా జరుగుతుంది. ఎవరైతే ఈ మేళాలో ఉంటారో, వారు సర్వ జంజాటాల నుంచి విముక్తులైపోతారు. కానీ ఎవరైతే సమానులుగా అవుతారో, వారే ఈ మేళాను అనుభవము చెయ్యగలరు. సమానులుగా అవ్వటము అనగా ఇమిడిపోవటము. ఎవరైతే సదా స్నేహములో ఇమిడిపోయి ఉంటారో, వారు సంపూర్ణత మరియు సంపన్నత యొక్క ప్రారబ్ధాన్ని అనుభవము చేస్తారు. వారికి ఎటువంటి అల్పకాలికమైన ప్రారబ్ధపు కోరిక ఉండదు.

స్లోగన్:- సదా ఒక్క తండ్రి యొక్క శ్రేష్ఠ సాంగత్యములో ఉన్నట్లయితే హోలియెస్ట్ మరియు హైయ్యెస్ట్ గా (అత్యంత పవిత్రమైనవారిగా మరియు అత్యంత ఉన్నతమైనవారిగా) అయిపోతారు.